“ఎవరైతే ‘అల్లాహ్ మార్గములో’ ఒక దినము ఉపవాసం ఉంటాడో, అల్లాహ్ అతడి ముఖాన్ని నరకాగ్ని నుండి డెబ్బై సంవత్సరాల (దూరం) వరకు దూరం చేస్తాడు.”

అబూ సఈద్ అల్ ఖుద్రీ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: “ఎవరైతే ‘అల్లాహ్ మార్గములో’ ఒక దినము ఉపవాసం ఉంటాడో, అల్లాహ్ అతడి ముఖాన్ని నరకాగ్ని నుండి డెబ్బై సంవత్సరాల (దూరం) వరకు దూరం చేస్తాడు.”
[صحيح] [متفق عليه]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా స్పష్టపరుస్తున్నారు: ఎవరైతే జిహాద్లో అల్లాహ్ కోసం నిజాయితీగా, కేవలం పుణ్యఫలాన్ని, ప్రతిఫలాన్ని ఆశిస్తూ, ఒక రోజు ఉపవాసం ఉంటారో - ఈ విషయంలో “జిహాద్లో లేదా ఇతరత్రా ఉపవాసం ఉంటారో” అని కూడా అనబడింది - అప్పుడు అల్లాహ్ తన దయతో, అనుగ్రహంతో డెబ్బై సంవత్సరాల పాటు అతడిని నరకాగ్ని నుండి దూరం చేస్తాడు.

https://sunnah.global/hadeeth/te/show/4436